www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 11 అక్టోబర్ 2023

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

కొనసాగుతున్న న్యాయవాదుల దీక్షలు

ప్రజాశక్తి-కందుకూరు: బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ వారు కోర్టులో దాఖలు చేయు ప్రతి పిటిషన్ పైన 20 రూపాయల వెల్ఫేర్ స్టాంపును అంటించాలని తీసుకున్న ఏక పక్ష నిర్ణయానికి వ్యతిరేకంగా కందుకూరు రెవెన్యూ డివిజన్ ఆఫీస్ ఎదురుగా కందుకూరు న్యాయవాదులు రెండవ మంగళవారం రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు. సదరు దీక్షలను బార్ అసోసియేషన్ అధ్యక్షులు మామిళ్లపల్లి మల్లికార్జున రావు ప్రారంభిస్తూ ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ వారు కోర్టులో దాఖలు చేయు ప్రతి పిటిషన్ నందు 20 రూపాయల స్టాంపును తక్షణమే ఉపసంహరించుకొని న్యాయవాదుల సంక్షేమం కోసం పనిచేయాలని, కక్షిదారులకు భారం తగ్గించాలని కోరారు. నిరాహారదీక్షలలో కందుకూరు న్యాయవాదులు సిహెచ్ హరికృష్ణ, కె రాజశేఖర్ రెడ్డి, అనంత పద్మనాభరావు, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు. దీక్షలకు పలువురు మద్దతు తెలిపారు.

దీక్షలు చేస్తున్న దృశ్యం

జీతాల కోసం ఎదురు చూపులు..!

◆40శాతం అందని వైనం
◆ఉద్యోగులు ఆగ్రహం

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వోద్యోగులకు ఒకటో తేదీ జీతాల కోసం ఎదురుచూడాల్సి వస్తుంది. వివిధ రకాల పథకాల పేరుతో నగదు అందిస్తున్న ప్రభుత్వం ప్రభుత్వోద్యోగుల విషయంలో అలసత్వం ప్రదర్శిస్తుందని ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో జీతాలు అందని కారణంగా ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుస్తోంది. ఉపాధ్యాయుల్లో 40 శాతం మందికి పదో తేదీ నాటికి జీతాలు అందలేదు. గత నెల 26వ తేదీ వరకు బిల్లులు చెల్లించిన వారికి మాత్రమే అందినట్లు సమాచారం. సిఫ్ఎంఎస్ వచ్చిన తరువాత బ్యాంకులతో ఏమాత్రమూ సంబంధం లేకుండా జీతాలు నేరుగా అకౌంట్లో పడుతుంది.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాల పేరుతో ఒకటో తేదీ నగదు అందిస్తుంది. ఇది తమ ప్రభుత్వ విజయంగా చెప్పుకుంటున్నారు. ఒకటో తేదీ నాటికే వంద శాతం నగదు పంపిణీ జరుగుతోంది. గతంలో పోల్చితే ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రతి నెలా ఒకటో తేదీ జీతాలు అందడం లేదు. గతంలో ఆదివారం, పండుగ రోజునా ఒకటో తేదీ రాత్రి ఏ సమయమైనా ఉద్యోగులు, ఉపాధ్యాయులకు జీతాలు అందేవని ఉద్యోగులు అంటున్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి నెలా జీతాలు ఆలస్యం అవుతున్నాయని ఉద్యోగులు చెబుతున్నారు. సెప్టెంబర్, అక్టోబర్ 10 అయినప్పటి ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పూర్తిగా జీతాలు అందలేదు. కేవలం 60 శాతం మందికి మాత్రమే జీతాలు అందగా, 40 శాతం వరకు ఇంకా అందలేదని తెలుస్తోంది. ఇందుకు కారణాలు చెప్పడం లేదని తెలుస్తోంది. టెక్నికల్ సమస్య అని ప్రచారం చేస్తుండగా, సమాధానం చెప్పేవారే లేరని ఉద్యోగులు అంటున్నారు. గత నెల 26వ తేదీ వరకు ప్రభుత్వానికి బిల్లులు సమర్పించిన వారికి మాత్రమే వచ్చాయని, ఆలస్యమైన వారికి ఇప్పటికీ అందలేదని కొందరు ఉద్యోగులు, ఉపాధ్యాయులు చెబుతున్నారు.

జీతాలు రాకపోతే ఇబ్బందులేనా..?

ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులు ప్రతి నెలా ఒకటో తేదీ వచ్చే జీతాలపైనే ఆశలు పెట్టుకుంటారు. జీతాలను చూపి బ్యాంక్‌ల నుంచి గృహం, విద్య, వాహనాలు, వివిధ రకాల రుణాలు తీసుకుంటారు. ప్రతి నెలా 5 నుంచి 10 వతేదీ లోపు ఇఎంఐలు చెల్లించాల్సి ఉంటుంది. ఆసమయంలో చెల్లించని ఉద్యోగులను డిఫార్లర్లుగా బ్యాంకర్లు గుర్తిస్తారు. ఒకటో, రెండు నెలలు పెద్దగా సమస్య లేకపోయినా ప్రతి నెలా ఇలానే జరిగితే మాత్రం బ్యాంకుల నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులు నోటీసులు అందుకోవాల్సి వస్తుందని ఉద్యోగస్తులు చెబుతున్నారు. ఇతర ఉద్యోగుల పరిస్థితులు ఎలా ఉన్నా, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతు న్నారు. చిల్లకూరు, కొడవలూరు, కోవూరు, విడవలూరు, బుచ్చి, వెంకటాచలం, పొదలకూరు, మనుబోలు మండలాలకు ఇప్పటి వరకు జీతాలు అందలేదని తెలుస్తోంది. ప్రభుత్వం వద్ద నిదుల్లేక జీతాలు ఆలస్యమైందని తెలుస్తోంది. ప్రభుత్వం కనీసం సమాధానం చెప్పే పరిస్థితులు లేవని తెలుస్తోంది. సిఎఫ్ఎంఎస్ వచ్చిన తరువాత బ్యాంకుల సెలవులు, ఇతర అంశాలకు సంబందం లేకుండా నేరుగా ఉద్యోగులు అకౌంట్‌లో జీతాలు చెల్లిస్తున్నారు. ఆలస్యం కావడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

26న బిల్లుల వరకే వచ్చాయి..
శేషు యుటిఎఫ్ నేత

ప్రభుత్వం ఇప్పటి వరకు కొందరు ఉపాధ్యాయులకు మాత్రమే జీతాలు ఇచ్చారు. గత నెల 26 వరకు బిలులు పెట్టిన వారిరందకి వచ్చాయి. మిగిలిన వారికి ఇంకా ఇవ్వలేదు. ప్రభుత్వం ఏదో కారణాలు చెబుతోంది. జీతాల కోసం ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నారు. ఇంకా అనేక మండలాలకు అందలేదు.

40 శాతంకు రాలేదు
తిరుపతయ్య, పిఆర్‌టియు నేత

ఇప్పటి వరకు 40 శాతం వరకు జీతాలు అందలేదు. ఎందుకు రాలేదో చెప్పే పరిస్థితులు లేవు. గతంలో ప్రతి నెలా ఒకటో తేదీ జీతాలు అందేవి. సిఎంఎఫ్ఐ వచ్చిన తరువాత బ్యాంకులతో సంబందం లేకుండా ఒకటో తేదీ రాత్రి ఎప్పుడైనా వచ్చేవి. ఇప్పుడు పరిస్థితులు అర్థం కావడం లేదు. ఉపాధ్యాయులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలకు ఇఎంఐ చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి.

నేటి నుంచి మహిళలకు శిక్షణ కోర్సులు

ప్రజాశక్తి-వెంకటాచల: మండలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ నిర్వహిస్తున్న మహిళా శిక్షణ కోర్సులో నేటి నుంచి ప్రారంభమవుతాయని యూనియన్ బ్యాంక్ డైరెక్టర్ ఎం. కాశయ్య తెలియజేశారు. మహిళలకు బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్, ఎంబ్రాయిడింగ్ అండ్ ఫ్యాబ్రిక్ వర్క్, మగ్గం వర్క్, జూట్ బ్యాగుల తయారీ కోర్సులు, ప్రారంభిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వివ రాలకు 809622 0239, 824785086, 9491 694560 ఈ అవకాశాన్ని గ్రామీణ మహిళలకు మాత్రమే సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు గుమ్మళ్ళ దిబ్బ విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కోవూరు: కోవూరు గుమ్మళ్ల దిబ్బ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటి దాదాపు 30 మంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఖోఖో అండర్-17 విభాగంలో. వై.లక్ష్మీ నరసింహ, పి.కీర్తన, కబడ్డీ అండర్-17 బాలికల విభాగంలో సిహెచ్. శ్రీ వల్లిక, సాఫ్ట్ బాల్ అండర్-14 విభాగంలో ఎస్.కె.ఇర్ఫాన్, 1. పవన్, ఏ.ఆశ్రిత, పి.దీక్ష, ఎన్.మహిత, సీనియర్ సాఫ్ట్ బాల్ అండర్-17 విభాగంలో కె. వైష్ణవి, బేస్ బాల్ సీనియర్ విభాగంలో పి. వరుణ్, జి. వెంకట రూపేష్, ఎన్. భాను ప్రకాష్, ఎన్. దీపికా కె. వైష్ణవి ఎంపికయ్యారు. జూనియర్ బేస్ బాల్ విభాగంలో విద్యార్థులు ఎంపికయ్యారు. ఫెన్సింగ్ జూనియర్స్ గా పి. సునంద, జి. జశ్వంత్, సీనియర్స్ ఎస్కె . షబీనా, బి. త్రివేణి, ఎస్.డి. కాశిప్ ఎంపికయ్యారు. స్విమ్మింగ్ విభాగంలో అండర్-14 కు సిహెచ్. చరణ్, జి. జశ్వంత్ ఎంపికయ్యారు. సాఫ్ట్ బాల్ అసోషియేషన్ మీట్ కు సంబంధించి పి. దీక్ష కె. వైష్ణవి ఎంపికయ్యారు. కోవూరు మండలం జిల్లా పరిషత్ గుమ్మళ్ళదిబ్బ ఉన్నత పాఠశాల నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు ఎంపిక కావడం పట్ల ఎంతో ఆనందంగా ఉందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందిరాదేవి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ స్వప్నలు తెలిపారు. పాఠశాల నుంచి ఒకేసారి ఇంత మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడానికి కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్ మధు సూదనరావు, పీఈటీ టి. అజయ్‌ను అభినందించారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు డివిజన్ జీవన జ్యోతి దివ్యాంగ వికాస సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక విక్కిరాలపేట రోడ్డులోని పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లోని నిరుపేదలకు దాతల సహకారంతో మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు చనమాల శ్రీనివాసరావు, కార్యదర్శి శీలం వెంకటేష్ పాల్గొన్నారు.

అపోలోలో రూ.999లకే స్క్రీనింగ్ పరీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రపంచ ఆర్థరైటీస్ డే సందర్భాన్ని పురస్కరించుకొని అపోలో వైద్యశాలలో రూ. 999లకే నీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆ వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీ రాం సతీష్ తెలిపారు. మంగళవారం అపోలో వైద్యశాలలో విలేక్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీ రాం సతీష్ మాట్లాడుతూ రూ. 5 వేలు విలువ చేసే 7 రకాల మోకాలి (నీ) సమస్యల నిర్ధారణ పరీక్షలు కేవలం రూ.999లకు నిర్వహిస్తున్నామని, ఈ అవకాశం ఈ నెల 31వ తేది వరకు తమ వైద్యశాలలో అందుబాటులో ఉంటుందన్నారు. అనంతరం సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్స్ డాక్టర్ చీమల వివేకానందరెడ్డి, డాక్టర్ ఎం. శశిధర్‌లు మాట్లాడుతూ అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో మోకాలి సంభంధ వ్యాధులకు అధునాతన వైద్య చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ చికిత్సలను రోగులకు మరింత చేరువ చేసేందుకు ప్రపంచ ఆర్థరైటీస్ డే ను పురస్కరించుకుని తక్కువ ధరలకే ఎక్కువ పరీక్షలు చేసే స్పెషల్ ప్యాకేజీ అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. 5వేల రూపాయలు విలువైన 7 రకాల పరీక్షలను ఈనెల 31వ తేదీ వరకూ కేవలం 999 రూపాయలకే చేయనున్నట్లు తెలియజేశారు. ఇందులో భాగంగా డాక్టర్ కన్సల్టేషన్ తో పాటూ BMI, Uric Acid, C.B.C, R.B.S, Creatinine, X-Ray (Both The knees) పరీక్షలను నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని మోకాలి నొప్పి సమస్యలు ఎదుర్కొనే రోగులు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు కోరారు. సమావేశంలో అపోలో వైద్యులు డాక్టర్ చరణ్ డాక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో బాల్యవివాహాలు జరగకుండా నిరోధించేందుకు విస్తతంగా క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్, అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ హరి నారాయణన్, బాల్యవివాహాల నివారణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలను నిరోధించేందుకు ప్రభుత్వం తాజాగా జీఓ నంబర్ 31, 39లలో మార్గదర్శకాలను జారీ చేసిందన్నారు. బాల్య వివాహాలను చేయడం చట్టరీత్యా నేరమన్నారు. గ్రామ, వార్డు స్థాయి నుంచి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులందరూ బాల్య వివాహాలను నిరోధించేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో కొన్ని బాల్య వివాహాలు ప్రభుత్వం దష్టికి రాకుండానే జరిగిపోతున్నాయన్నారు. ముఖ్యంగా చదువుకోని తల్లిదండ్రులు, పేదలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు బాల్య వివాహాల పట్ల మొగ్గుచూపుతున్నారన్నారు. ఈ పరిస్థితులను నివారించేందుకు ఈ వర్గాల వారికి పూర్తి స్థాయిలో బాల్య వివాహాల వలన కలిగే అనర్థాల పట్ల అవగాహన కలిగించేలా రూపొందించిన కరపత్రాలను, గోడ ప్రతులను జిల్లాలోని ప్రతి సచివాలయం, స్కూల్స్, సంక్షేమ శాఖ వసతి గహాలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. గ్రామ, వార్డు స్థాయి బాల్య వివాహాల నిరోధక కమిటీలను ఈ నెల 14వ తేదీ లోపు ఏర్పాటుచేయాలని కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, డిపిఒలను ఆదేశించారు. సమావేశంలో నగర పాలక సంస్థ కమిషర్ వికాస్ మర్మత్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, నెల్లూరు ఆర్‌డిఒ మాలోల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి-కందుకూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం బీమవరం సెక్రటేరియట్ వన్ , గ్రామపంచాయతీ పరిధిలో సచివాలయం దగ్గర జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఉలవపాడు మండల పరిషత్ అభివద్ధి అధికారి ఎల్ చెంచమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామంలోని ఇంటింటికి వెళ్లి గ్రామ వాలంటీర్లు , ఆశా కార్యకర్తలు , డాక్టర్లు సర్వే చేసి వారందరికీ గ్రామ సచివాలయం కార్యక్రమంలో ప్రత్యేక డాక్టర్ల ద్వారా బ్లడ్ టెస్ట్‌లు , మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అదేవిధంగా కార్యక్రమంలో తహశీల్దారు , డాక్టర్లు, వైస్ ఎంపీపీ సర్పంచ్ కష్ణారెడ్డి, నాగేశ్వరావు , సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు , సర్పంచ్ , గ్రామ నాయకులు, మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు: ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష అనే బృహత్తర కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మన్నం వెంగమ్మ, మన్నం వెంకట రమేష్, ఎంపిడిఓ అన్నారు.మంగళవారం మండలంలోని కొండ సముద్రం సచివాలయం పరిధిలోని కొండ సముద్రం గ్రామాల ప్రజలకు కొండ సముద్రం సర్పంచ్ మన్నం. వెంగమ్మ,మన్నం.వెంకట రమేష్ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను గ్రామ సచివాలయం లో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. .కార్యక్రమంలో ఎంపీడీఓ రఫిక్ అహ్మద్, తహశీల్దార్ సుందరమ్మ, ఇఒపిఆర్‌డి సుమంత్, ఎంఇఒ -2 మల్లికార్జున, డాక్టర్లు శివప్ప, శ్రీనివాసులు, ,సీడీపీఓ శర్మిష్ఠ, అంగన్వాడీ సూపర్వైజర్ సునీత వివిధ రకాలకు సంబందించిన డాక్టర్లు, పంచాయతీ కార్యదర్శులు ఆరోగ్య సిబ్బంది, గ్రామ నాయకులు సచివాలయం సిబ్బంది, వలంటీర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి వెంకటాచలం: పేదలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే గొప్ప లక్ష్యం, తపనతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మండలంలోని సర్వేపల్లి జెడ్పి హైస్కూల్లో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును మంత్రి పరిశీలించారు. అనంతరం పలు అభివద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు.కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి మందల వెంకట శేషయ్య, కోదండరామిరెడ్డి ఎంపీడీఓ వెంకట రమేష్, డిప్యూటీ తహశీల్దార్ మధు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: మండలంలోని వెంకన్నపాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం జరిగింది. రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా నిరుపేదలు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి శ్రీకారం చుట్టారని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీడీఓ కన్నం హేమలత, తహశీల్దార్ లావణ్య, ఇఒపిఆర్‌డి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

వలంటీర్లు, గృహసారథులకు బీమా సౌకర్యం

ప్రజాశక్తి-కందుకూరు: అర్బన్ పరిధిలోని సచివాలయం 5 ,10 లో వాలంటీర్ల కుటుంబానికి జగనన్న సైన్యం యాప్‌లో బీమా నమోదు చేయడం జరిగింది. ఈసందర్భంగా జెసిఎస్ కో-ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్న వాలంటీర్ల కుటుంబానికి అండగా నిలిచి ఉండాలనే ఉద్దేశ్యంతో వాలంటీర్లతో పాటు కన్వీనర్లకు గృహ సారథులకు బీమా నమోదు చేయడం జరుగుతుంది. ప్రజలకు చేరుతున్న సంక్షేమం వాలంటీర్ల నిస్వార్థ సేవగా భావించి వారికి మేలు చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వాలంటీర్ల కుటుంబం లో ఒకరికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించారు. వీరితోపాటు స్థానిక శాసనసభ్యుడు మానుగుంట మహీధరరెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం లో జరుగుతున్న అభివద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళుతున్న గహ సారథులు కన్వీనర్లకు కూడా వర్తించే విధంగా ఈ నమోదు ప్రక్రియ జరుగుతుంది.ఈరోజు జరిగిన కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ సెక్రటరీ లు ఎన్. శ్రీనివాసులు, భాగ్యలక్ష్మి, మొభీనా, గళ్ళా.వెంకటేశ్వర్లు, వేముల.రాము, గహసారథులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్నకో-ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు

రిజర్వాయర్ పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-వెంకటాచలం: సర్వేపల్లి రిజర్వాయర్ పనులు వెంటనే పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సిపిఎం సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రలో భాగంగా 5వ రోజు మంగళవారం మండలంలోని తిక్కవరపాడు సర్వేపల్లి, జోసఫ్ పేట, ఇసుకపాళెం, నీడిగుంట పాలెం గ్రామాలలో కొనసాగింది. ఈ సందర్భంగా సర్వేపల్లి రిజర్వాయర్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో వ్యవసాయ పంప్ సెట్లకు విద్యుత్ మీటర్లు ఏర్పాటును ఉపసంహరించుకోవాలన్నారు. పంట పొలాలకు ముంపునకు గురిచేస్తున్న నక్కల కాలువ మరమ్మతులను ప్రారంభించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. క్రిబ్కో పరిశ్రమ కోసం సర్వేపల్లి వద్ద సేకరించిన భూముల్లో వెంటనే ఫ్యాక్టరీ నిర్మించి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ ఓ.వి కష్ణయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. మోహన్ రావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, ఆలూరు తిరుపాలు, ముంగర చెంచురామయ్య, గడ్డం అంకయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి.కిరణ్, కిషోర్, జిల్లా కమిటీ నాయకులు శివకుమారి, ప్రసాద్, వెంకటేశ్వర్లు, తుమ్మతాటి వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతికి రాత్రి వేళల్లో బస్సులు

ప్రజాశక్తి-కందుకూరు: సింగరాయకొండ నుంచి కందుకూరుకు నైట్ బస్ సర్వీసును త్వరలో పునరుద్ధరించనున్నట్లు కందుకూరు డిపో మేనేజర్ పెద్దన్న శెట్టి తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, అంగిరేకుల పాడుకు కూడా కందుకూరు నుంచి బస్సు సౌకర్యాన్ని కల్పించినట్లు చెప్పారు. పెద్ద పవని- హైదరాబాద్ బస్సు సర్వీస్ త్వరలో ప్రారంభమవుతుందన్నారు. ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి ఆదేశాల మేరకు తిరుపతికి రాత్రివేళల్లో సూపర్ లగ్జరీ బస్సును త్వరలో నడపనున్నట్లు చెప్పారు. ఈ బస్సులో ప్రయాణించే భక్తులకు దర్శనం టికెట్లు కూడా బస్‌లోనే అందించే ఏర్పాటు చేయనున్నట్లు పెద్దన్న శెట్టి వివరించారు. హైదరాబాద్, బెంగుళూరు బస్ సర్వీసులు బాగా నడుస్తున్నాయన్నారు. ఒంగోలుకు ప్రస్తుతం 9. నాన్ స్టాప్ బస్సులు తిరుగుతున్నట్లు చెప్పారు.శ్రీశైలం పుణ్యక్షేత్రానికి కూడా బస్సు వేయడానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. ఆర్టీసీ గ్యారేజ్‌లో లైటింగును పెంచినట్లు వివరించారు. ఇంధన పొదుపులో కందుకూరు బస్ డిపో రాష్ట్రంలోనే ఆశాజనకమైన ర్యాంకులో ఉందని చెప్పారు. మొదటి స్థానానికి రావడానికి తమ సిబ్బంది అందరూ కష్టించి పనిచేస్తున్నారని వివరించారు. ఆక్యుపెన్సి జోనల్ లెవెల్ లో బాగుందని తెలిపారు.

ఫిర్యాదు దారులతో స్నేహపూర్వకంగా మెలగాలి

ప్రజాశక్తి-నెల్లూరు: పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వస్తున్న బాధితులతో స్నేహపూర్వకంగా మెలగాలని, ప్రజల సమస్యలను ఓపికగా ఆలకించి, చట్టపరిధిలో న్యాయం చేసేందుకు పోలీసు సిబ్బంది ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎస్పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగి సిబ్బందిని ఉద్దేశించి ఎస్పి మాట్లాడుతూ ప్రజల్లో పోలీసు శాఖపై నమ్మకం కలిగే విధంగా సేవలందించాలన్నారు. సిడి ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించారు. సమావేశంలో అడిషనల్ ఎస్.పి.(అడ్మిన్), (క్రైమ్స్), (ఏఆర్), లీగల్ అడ్వయిజర్, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న టిడిపి మహిళలు

సిఎం జగన్‌కు బుద్ధిచెప్పాలి

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తెలుగుదేశం పార్టీపై కక్ష కట్టారని తెలుగు మహిళలు ఆరోపించారు. చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా రోజుకో విధంగా ఆందోళనలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మాజీమంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో తెలుగు మహిళలు నగరంలోని శ్రీరాజరాజేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి కైంకర్యాలు సమర్పించి మొక్కులు చెల్లించారు.అనంతరం దేవస్థానం ఎదుట టెంకాయలు కొట్టారు.. మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సైకోలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. దోచు కోవడం, దాచుకోవడం,కూల్చడం..ఇవి మాత్రమే జగన్ కి తెలుసని అన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన పాపం జగన్ దేనని విమర్శించారు. కార్యక్రమంలో విజేత రెడ్డి, మామిడాల మధు, టీడీపీ ముఖ్య మహిళా నేతలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో కందుకూరులోని అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో గల ఆంజనేయ స్వామికి తెలుగుదేశం పార్టీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని చర్చిలో నేతలందరూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చంద్రబాబు నాయుడు నిర్దోషిగా త్వరగా జైలునుంచి బయటికి రావాలని, ఆయన క్షేమంగా ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వర రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పార్టీ నాయకులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, రెబ్బవరపు మాల్యాద్రి, గోచిపాతల మోషే, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు : మాజీ ముఖ్యమంత్రి వర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడుకి మద్దతుగా రూరల్ నియోజకవర్గ పరిధిలోని 33 డివిజన్, క్రాంతి నగర్లో సంఘీభావ సదస్సు టిడిపి నాయకులు, కార్యకర్తలు వినూత్న రీతిలో ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ వారు ఇబ్బందులకు గురి చేస్తారని తెలిసినప్పటికీ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చంద్రబాబునాయుడుని అరెస్టు చేయడం అక్రమం అంటూ నిరసన చేస్తూన్నా ప్రభుత్వం తన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుం దన్నారు. కార్యక్రమంలో 33వ డివిజన్ టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

'ప్రకాశం' ఎన్‌సిసి సైతం అగ్రగామే

ప్రజాశక్తి-కందుకూరు: రెండు దశాబ్దాల క్రితం ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ స్థాపన సంకల్పాన్ని ఎన్‌సిసి విద్యార్థులు సైతం విజయాలను సాధిస్తూ కీర్తి ప్రతిష్టల సాధనకు మూలమవుతున్నారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండేందుకు అవసరమైన వనరులు. కల్పనలు యాజమాన్యం చేస్తున్న కషి విద్యార్థుల పరిపూర్ణ సహకారం అనన్యమన్నారు. ప్రస్తుతం జాతీయ స్థాయిలో పర్వతిరోహణకు ఎంపికైన సౌజన్య గ్యాలియర్ (మధ్యప్రదేశ్) జరుగుతున్న పోటీల్లో పాల్గొంటుంది. ప్రస్తుతం గత నెలలో జాతీయ సమగ్రతా క్యాంపునకు జరిగిన ఎంపికలో తమ ఫైనలియర్ విద్యార్థి షేక్.పి.హయత్ భాషా సీనియర్ విభాగంలో ఎంపికై కాలేజీ ఎన్‌సిసి సత్తాను చాటారని రామయ్య,ఎన్‌సిసి ఆఫీసర్లు హిమామ్ షా సంతోష్ కుమార్‌లు హర్షం వ్యక్తం చేశారు. స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్‌నకు ఎంపికఎన్‌సిసి గ్రూప్ హెడ్ క్వాటర్స్ గుంటూర్ గ్రూప్ ఆధ్వర్యంలో స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ సెలక్షన్ లో భాగంగా ఆర్మీ సిబ్బంది నిర్వహించిన ఇంటర్వ్యూలో గుంటూరు గ్రూపు అందం ̃లోని మొత్తం10 బెటాలియన్ ఎన్‌సిసి క్యాడెట్స్ పాల్గొనగా అ ం ద ˊ ు ల ో 34(ఎ)ఎన్‌సిసిఆధ్వర్యంలో ఉన్న 185ఎ ఎన్‌సిసి ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఎన్‌సిసి విద్యార్థి సీనియర్ అండర్ ఆఫీసర్ షేక్.పి . హాయాత్ బాషా ఈ నెల12 నుండి 23వరకు తెలంగాణలోని గజ్వేల్ లో జరగబోయే స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాప్‌నకు ఎంపిక కావడం గర్వకారణం. ఇందులోదేశం మొత్తమ్మీద 17 డెరెక్టరెట్ నుంచి 201 సీనియర్ క్యాడిడెట్లు పాల్గొన్నారు. అందులో ఒకరు ఎస్‌కె పిహయాత్ బాషా ఉండటం అభినందనీయం.

సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి-లింగసముద్రం

ప్రజలందరికీ సంక్షేమ పథకాల అందించడమే ముఖ్యమంత్రి లక్ష్యంగా పెట్టుకొని అన్ని వర్గాలకు న్యాయం చేయడం జరిగిందని కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం లింగసముద్రంలోని వేముల అంజయ్య కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 98శాతం పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందని చెప్పారు.గతంలో ఎవరూ చేపట్టని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి వారి జీవితాల్లో వెలుగు నింపిన ముఖ్యమంత్రిని ఎందుకు మళ్లీ కావాలను కోకూడదని అన్నారు.అన్ని గ్రామాల్లో తిరిగి ఈ కార్యక్రమాని విజయవంతం చేయాలని చెప్పారు. సచివాలయం,వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పాలన దీసుకెళ్లిన వ్యక్తి ఎవరైనా ఉన్నారా అంటే ఆయన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తప్ప ఇంకొకరు కాదని చెప్పారు.ప్రతి గడపకు వెళ్లి వైసిపి ప్రభుత్వం చేసిన పనులను వివరించి ప్రజలకు అవగాహన కల్పించాలని నాయకులకు తెలియజేశారు.నియోజకవర్గంలో కొంతమంది నాయకులు అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.తాము అవినీతికి పాల్పడితే 50 సంవత్సరాల నుండి ప్రజల్లో తమ కుటుంబానికి ఆదరణ ఎందుకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి పెన్నా కృష్ణయ్య, జెడ్‌పిటిసి సభ్యులు డాక్టర్ చెన్ను నళినిపద్మ, వైసిపి మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ వరికూటి కృష్ణారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ షఫి, వైసిపి నాయకులు డాక్టర్ చెన్ను ప్రసాద్, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

లింగ నిష్పత్తి పెంపుదలకు కృషి

ప్రజాశక్తి-నెల్లూరు: అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని జూనియర్ కళాశాలల్లో 'సేవ్ ద గర్ల్ చైల్డ్', పిసి అండ్ పిఎన్‌డిటి యాక్టు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించి లింగ నిష్పత్తికి అందరిని చైతన్య పరిచేందుకు అందరూ కృషి చేయాలని డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఎం.పెంచలయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆయన తన చాంబర్‌లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు బాలికల దినోత్సవమన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది 'నేటి ఆడపిల్లే రేపటి అమ్మ' అని తెలుసుకొనే విధంగా పనిచేయాలన్నారు.

సివి గిరిబాబుకు ఎస్‌పి ప్రశంసలు

ప్రజాశక్తి-ఉదయగిరి : పలు కేసులు సత్వర పరిష్కారంలో చొరవ చూపిన సిఐ వెల్లల గిరిబాబుకు జిల్లా ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వర్ రెడ్డి ప్రశంసాపత్రం అందజేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వరికుంటపాడు మండలంలో ఇటీవల జరిగిన బాలిక అత్యాచార కేసులో నిందితుడిని తక్కువ సమయంలో చాకచక్యంగా అరెస్ట్ చేసినందుకు ఈ ప్రశంస దక్కిందన్నారు.

అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-దగదర్తి : భూమిలేని నిరుపేదలు భూమి చేసుకుంటూ పట్టాలు లేకుండా జీవనం సాగిస్తున్న వారికి ప్రభుత్వం పట్టాలు మంజూరు చేస్తామని చెప్పడంతో మంగళవారం ఉలవపాళ్ల సచివాలయంలో అర్జీలను తహశీల్దార్ కృష్ణప్రసాద్ స్వీకరించారు. అనంతరం గ్రామానికి చెందిన ముంద తిరుపతి కొంతమంది రైతులు బయట ఊర్లో ఉన్నారని ఈ విషయం వాళ్లకు తెలవదని, మళ్లీ గ్రామసభ ఏర్పాటు చేయాలని కోరగా దానిపై స్పందించిన తహశీల్దార్ అర్జీలు ఇవ్వని వాళ్లు 16వ తేదీ మధ్యాహ్నం ఉలవపాళ్ల సచివాలయానికి వచ్చి ఇవ్వాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఉలవపాళ్లలో మొత్తం 170 అర్జీలు వచ్చాయని తెలిపారు. విఆర్ఒ సుధాకర్, సర్పంచులు, అర్జీదారులు పాల్గొన్నారు.

భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా కావలి పట్టణం కచ్చేరి మిట్ట నివాసులైన జి.సుధాకర్ రావు 30వ వర్ధంతి సందర్భంగా మంగళవారం వారి కుమారుడు కోడలు జి.శాంతి వర్ధన్ - విలీన దంపతులు కావలి పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజన కాలనీలో పేదలకు భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంయుక్త నృత్య కళా నిలయం నాట్య గురువు లిఖిత పాల్గొని భోజన ప్యాకెట్లు వితరణ చేశారు.

వెంకట్రావుకు 'మాలేపాటి' పరామర్శ

ప్రజాశక్తి-కావలి : మండలంలోని మన్నంగిదిన్నె గ్రామపంచాయతీలో సోమవారం రాత్రి టిడిపి సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్, మొర్ల వెంకట్రావుపై వైసిపి నాయకులు దాడి చేశారు. తీవ్ర గాయాలతో మొర్ల వెంకట్రావు కావలి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పరామర్శించారు. జరిగిన సంఘటనను అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా టిడిపి సభ్యులకు అండగా ఉంటానని వీరికి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామన్నారు.

రాజీలేని నిరసనలతో 'కాకర్ల'

ప్రజాశక్తి-ఉదయగిరి : కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత నియోజకవర్గ టిడిపి నాయకులు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో చంద్రబాబు అక్రమ అరెస్టుపై రాజీలేని నిరసనలు నిర్వహిస్తున్నట్లు సురేష్ తెలిపారు. మంగళవారం దుత్తలూరు మండలం బండ కిందపల్లి రామాలయం వద్ద 140వ రోజు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ సంజీవని ఆరోగ్య రథంతో అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్తులకు ఉచితంగా వైద్యం పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 127మందిని డాక్టర్లు వివిధ ఆరోగ్య సమస్యలకు చికిత్స అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

రహదారి భద్రత అందరి బాధ్యత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతాయని, రహదారి భద్రత అందరి బాధ్యత అని ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్ పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలో ఉన్న ఎస్‌ఆర్‌జె డిగ్రీ కళాశాలలో (స్వచ్ఛ పక్వాడ్-2023) రహదారి భద్రత అందరి బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, ఎం.వి.ఐ కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విట్స్‌లో వర్క్‌షాప్

ప్రజాశక్తి-కావలి : వి.బి.ఆర్. విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ లైబ్రరీ ఆధ్వర్యంలో మంగళవారం రోల్ ఆఫ్ ఐ ట్రిపుల్ 'ఈ' ఇన్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. డాక్టర్ పి.ప్రదీప్, మెంటర్, ఐ ట్రిపుల్ ఈ రిసోర్స్ పర్సన్‌గా విచ్చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ దత్తాత్రేయ శర్మ, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ టి.సురేష్ బాబు, లైబ్రేరియన్ డాక్టర్ ఒ.శేషయ్య పాల్గొన్నారు.

250 కేజీల బియ్యం వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : మండల కేంద్రమైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకం నిర్వహించేందుకు కాండ్ర యువసేవా వ్యవస్థాపక అధ్యక్షులు కాండ్ర సతీష్ నాయుడు మంగళవారం 250 కేజీల బియ్యాన్ని వితరణగా అందజేశారు. మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తే విద్యార్థుల సంఖ్య కూడా కళాశాలలో పెరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ విజయ లక్ష్మి తెలిపారు. యువసేవా సభ్యులు పీట్ల ప్రభాకర్, శీను బియ్యంను అందజేశారు.

నీటి సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి మెట్టప్రాంతంలో నీటి ఎద్దడిపై జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్ గళం విప్పారు. మంగళవారం నెల్లూరు జెడ్‌పి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న గృహ నిర్మాణాలు నియోజకవర్గంలో ముఖ్యంగా మెట్ట ప్రాంతంలో క్వాలిటీగా, వేగవంతం చేయాలని జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన సమావేశంలో తాజుద్దీన్ కోరారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని పార్టీలు సహకరించాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి సువర్ణమ్మ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అన్ని పార్టీ నాయకులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటర్ లిస్టులో ఎలాంటి అవకతవకలు జరగకుండా, ఒకే వ్యక్తికి రెండు ఓట్లు నమోదు కాకుండా చూడాలని బాధ్యత అందరిపై ఉందంటూ తహశీల్దార్ సన్న శ్రీనివాసులు రెడ్డి ఆదేశించారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలోని తాళ్లూరు గ్రామపంచాయతీలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఎంపిడిఒ వెంకట లక్ష్మి తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని తిని సమస్యలు ఉంటే చెప్పాలంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, వలంటీర్లు పాల్గొన్నారు.

అలరించిన ఫుడ్ ఫెస్టివల్

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో రుచికరమైన వంటకాలతో మంగళవారం నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ఆహార ప్రియులను అలరించింది. కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు అద్భుతమైన, రుచికరమైన పలు వంటకాలను 25 స్టాల్స్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక ఉల్లాసం కల్పించడానికి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అల్లడపైన ఉమ, తదితరులున్నారు.

భవిత కేంద్రంలో మానసిక దినోత్సవం

ప్రజాశక్తి-కావలి : కావలి తుమ్మలపెంట రోడ్డు మున్సిపల్ స్కూల్‌లోని భవిత కేంద్రంలో మంగళవారం ప్రపంచ మానసిక దినోత్సవం లోక్ అదాలత్ ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కావలి మండల లోకయుక్త లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయిప్రసాద్, లోకయుక్త మెంబర్ ఎం.మాలకొండరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అక్కడ ఉన్న మానసిక పిల్లలకు కొన్ని చట్టాలను వివరించారు. కార్యక్రమంలో టీచర్ లక్ష్మి, మమత తదితరులున్నారు.

రైల్వే స్టేషన్‌లో లిఫ్ట్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-కావలి : కావలి రైల్వే స్టేషన్‌లో వయోవృద్ధులు, పసిపిల్లల తల్లులు, వ్యాధిగ్రస్తుల సౌకర్యార్థం 'లిఫ్ట్'ను తక్షణమే ఏర్పాటు చేయాలని కావలి ఎల్డర్స్ క్లబ్ సభ్యులు కోరారు. కావలిలో 2018 సంవత్సరంలో ఏర్పాటైన 'ఎల్డర్స్ క్లబ్' ఇంటర్నేషనల్ ఉపఖండంలో పనిచేస్తూ 'కావలి ఎల్డర్స్ క్లబ్' వయోవృద్ధులకు పలు రకాల సేవలు అందిస్తూ, అనేక కార్యక్రమాలను జరుపుతుందని తెలిపారు. కావలి ఎల్డర్స్ క్లబ్ రెండు ముఖ్య వ్యాఖ్యలు "లిఫ్ట్ సౌకర్యం" కల్పించాలని అర్జీలను సమర్పించి విజ్ఞప్తి చేయడమైనదని అధ్యక్ష ఉపాధ్యక్షులు జెబిఎమ్ నాయుడు, కె.గోపాలకృష్ణ, సి.శరద - గౌరవాధ్యక్షులు దుగ్గిశెట్టి బాలయ్య, బ్రాహ్మణ, విద్యాసాగర్, సింగయ్య తెలియజేశారు.

అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు..

ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అక్రమ కేసులకు భయపడేదే లేదని కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఓటమి భయంతో జగన్మోహన్ రెడ్డి వ్యవస్థలను అడ్డుపెట్టుకొని టిడిపి నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ ఆనందాన్ని పొందుతున్నారని విమర్శించారు. సమావేశంలో టిడిపి నాయకులు జ్యోతి బాబురావు, మందాల ప్రసాద్, బొట్లగుంట శ్రీహరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సూచనలు

ప్రజాశక్తి-కొడవలూరు : రైతులు మొలక శాతం నిర్ధారించుకొన్నాకే వరి విత్తనం చల్లుకోవాలని జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ మారుతీ దేవి సూచించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎస్ లోకేష్ బాబు, జిల్లా వనరుల కేంద్రం ఏ డి ఏ జి లక్ష్మి మాధవి, జిల్లా వనరుల కేంద్రం ఏఓ జి మాధురి, మండల వ్యవసాయాధికారి సి.హెచ్.లక్ష్మి, ఏఎఒలు విష్ణు ప్రియ, కవిత, మహేష్, లిఖిత, రైతులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కల్పించాలి

కావలిలో...

ప్రజాశక్తి-కావలి రూరల్

జిల్లాలో యువతకు ఉపాధి కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా సమైక్య అభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర మంగళవారం ఉదయగిరి బ్రిడ్జి నుండి ట్రంకు రోడ్డు మీదుగా ఆర్‌టిసి డిపో, తహశీల్దారు, ఆర్‌డిఒ కార్యాలయాల మీదుగా ముందుకు సాగింది. అనంతరం ఆర్‌టిసి బస్టాండ్ సెంటర్ వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధి సాధన కోసం ఈ జిల్లాలో మూడు పాదయాత్రలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మూడు పాదయాత్రలు 13వ తేదీన నెల్లూరు నగరంలో నర్తకి సెంటర్‌లో జరిగే బహిరంగ సభలో కలుస్తాయని ఆ బహిరంగ సభకి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.రమాదేవి, పాల్గొంటారని తెలిపారు. చేవూరు నుండి ప్రారంభమైన పాదయాత్ర దళం దృష్టికి అనేక సమస్యలు వచ్చాయని ప్రధానంగా రామయపట్నంలో నిర్మించే పోర్టులో స్థానికులకు నూటికి 75శాతం యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నామన్నారు. అదేవిధంగా అనేక దళిత వాడలు గిరిజన కాలనీలో ఎస్‌టి కాలనీలను సందర్శించినట్లు తెలిపారు. అక్కడ మంచినీటి సమస్య శ్మశాన వాటికల సమస్య ఉందని, 75 సంవత్సరాల స్వాతంత్ర్య కాలంలో ఈరోజుటికీ దళితులకు అర ఎకరా భూమి కూడా లేదని తెలిపారు. వెంటనే ప్రభుత్వం పరిశీలించి దళితవాడలు, ఎస్‌టి కాలనీలోని ప్రతి ఒక్కరికీ భూమి ఇవ్వాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారు. రామాయపట్నం పోర్టు కోసం రైతుల వద్ద నుండి వేలాది ఎకరాలు బలవంతపు భూసేకరణ చేశారని, మరి కొంతమంది కోర్టుకు కూడా పోవడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నామన్నారు. కావలి పట్టణంలో ఉన్న పెద్దపవని పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించాలన్నారు. తుమ్మలపెంట రోడ్డు పనులను కూడా వెంటనే చేపట్టాలని పట్టణంలో అండర్ డ్రెయినేజీ, ముసునూరు రోడ్డు, కావలి పట్టణ వాసుల చిరకాల కోరిక మినీ స్టేడియం, ఇందిరమ్మ కాలనీలో ప్రజలకు ఉన్న సమస్యలను పరిష్కరించాల న్నారు. గౌరవరం గ్రామంలో చింతం శేషారెడ్డి చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయన స్ఫూర్తితో జిల్లాలో రైతాంగ సమస్యలపై పోరాటాలు కొనసాగించాలని అలా చేయడం ద్వారానే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పసుపులేటి పెంచలయ్య, గండవరపు శేషయ్య, ఎస్‌కె రెహానా బేగం, సిపిఎం నాయకులు టి మల్యాద్రి, జి వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం వి రమణ, స్థానిక సిపిఎం పార్టీ నాయకులు వై కృష్ణమోహన్, బోగిశెట్టి కిష్టయ్య, చెన్నయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లోకో షెడ్‌ను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట : బిట్రగుంట రైల్వే లోకోషెడ్‌ను ఆధునిక సౌకర్యాలతో పునరుద్ధరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా సమగ్ర అభివృద్ధి కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ చేపట్టిన పాదయాత్ర మంగళవారం బోగోలు మండలం ముంగుమూరు రోడ్డుకు జాతీయ రహదారి వద్దకు చేరుకోగా బోగోలు మండల సిపిఎం నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం అక్టోబర్ 2వ తేదీ నుండి 13వ తేదీ వరకు రామాయపట్నం నుండి నెల్లూరు వరకు పాదయాత్రను నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని రామాయపట్నం పోర్టు కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మించాలని, సోమశిల హై లెవెల్ కెనాల్, రాళ్లపాడు ప్రాజెక్టు, సీతారాంసాగర్, గండిపాలెం ప్రాజెక్టులు, పెద్దరెడ్డిపల్లి రిజర్వాయర్, సర్వేపల్లి రిజర్వాయర్ ఆధునికీకరణ పనులు చేపట్టాలని, కృష్ణపట్నం పోర్ట్ రామాయపట్నం పోర్టు అనుసంధానం పరిశ్రమను ఏర్పాటు చేయాలన్నారు. మెట్టప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నెల్లూరు జిల్లాలోని విమానాశ్రయం పనులను నిధులు కేటాయించాలని, నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణ చేయాలని, ఉపాధి హామీ పథకం పని దినాలు 200 రోజులకు పెంచాలని, కనీస వేతనం రూ.600 ఇవ్వాలని తెలిపారు. బిట్రగుంట రైల్వే లోకోషెడ్ ఆధునిక సౌకర్యాలతో పునర్ నిర్మాణం జరిగితే ప్రత్యక్షంగా పరోక్షంగా 3వేల మందికి ఉపాధి కలుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా అభివృద్ధికి సహకరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా సిఐటియు ఉపాధ్యక్షురాలు రెహనా బేగం, బోగోలు మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య, జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు టి మాల్యాద్రి, జిల్లా కమిటీ సభ్యులు పెంచలయ్య, వెంకటేశ్వర్లు, జి శేషయ్య, ప్రజా నాట్య మండలి సభ్యులు వేణు, సమీద్, రహిమాన్, బాదుల్లా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం నాయకులు జిల్లా సరిహద్దు నుండి చేపట్టిన పాదయాత్ర సంగం బస్టాండ్ సెంటర్‌కి చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణ సిపిఎం నాయకులు పాదయాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో కృష్ణపట్నం, రామాయపట్నం మినహా ఇతర ఏ పరిశ్రమలు లేవని తెలిపారు. జిల్లాలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. జిల్లాకు రావలసిన పరిశ్రమలు కూడా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిపోతున్నాయని ఆరోపించారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యులు అవస్థలు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వెంకమ రాజు, సురేష్, తదితరులున్నారు.

పాద యాత్రలో అర్జీని స్వీకరిస్తున్న మంగల పుల్లయ్య

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న పాదయాత్ర మంగళవారం ఆత్మకూరు నియోజకవర్గంలోని వాసిలి గ్రామంలో పాదయాత్ర ప్రారంభమైంది. ఈ పాదయాత్రలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కటారి అజయ్‌కుమార్ సిపిఎం నాయకులతో కలిసి పాదయాత్ర కొనసాగుతుంది. 5వ తేదీ సీతారాంపురం మండలం బసినేనిపల్లిలో ప్రారంభమైన పాదయాత్ర మంగళవారానికి ఎనిమిది రోజులు కావస్తుంది. వాసిలి గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలతో మమేకమై గ్రామంలో పరిస్థితితులు ఎలా ఉన్నాయి. నిరుద్యోగ సమస్యలు పరిశ్రమ ఏర్పాటు ప్రభుత్వ పాలన అనేక విషయాలను అధ్యయనం చేస్తున్నారు. ప్రజలు ప్రదానంగా గ్యాస్, నిత్యావసర, కూరగాయల ధరలు పెరుగుదల ప్రజల జీవన విధానం ఎలాసాగుతుందో అడిగి తెలుసుకున్నారు. ఉపాధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, గంటా లక్ష్మీపతి, వ్యకాసం జిల్లా కార్యదర్శి మంగళి పుల్లయ్య, ఎపి రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎల్‌కె ప్రసాద్, కృష్ణమోహన్, కళాకారులు, పార్టీ నాయకులు, తదితరులున్నారు.

రాజగోపాల్‌రెడ్డికి బ్రహ్మరథం

ప్రజాశక్తి-జలదంకి

మేకపాటికి స్వాగతం పలుకుతున్న మహిళలు

మండలంలోని అన్నవరం గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి ఉదయగిరి నియోజకవర్గ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డికి, మండల పార్టీ కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి, సర్పంచ్ గుమ్మడి మార్తమ్మ సచివాలయాల కన్వీనర్ దామెర్ల దేవదాసుల ఆధ్వర్యంలో అన్నవరం గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా మహిళలు రాజగోపాల్ రెడ్డి, మాలకొండా రెడ్డిలపై పూల వాన కురిపిస్తూ స్వాగతం పలికారు. ఎస్‌సి కాలనీలలోని అక్కడి ప్రజలతో మమేకమై వారిలో ఒకరిగా కలసి సమస్యలు పరిష్కరించేందుకు పలు శాఖల అధికారులతో మాట్లాడారు. అడుగడుగునా కాలనీవాసులు పాలవల్లిపై చూపిస్తున్న అభిమానాన్ని మేకపాటి రాజగోపాల్ రెడ్డి పైన చూపించారు. ఎస్‌సి కాలనీలలో పాలవల్లి మాలకొండా రెడ్డి తన సొంత నిధులతో నిర్మించిన రామాలయంలోనే ప్రతి సంవత్సరం శ్రీరామనవమి పండుగను జరుపుకుంటారు. కాలనీవాసులు కూడా పాలవల్లిని తమ కుటుంబ సభ్యులు గానే భావిస్తారు. ఇదే క్రమంలో మేకపాటి రాజగోపాల్ రెడ్డి కాలనీలలో అడుగుపెట్టగానే కాలనీవాసులు ఎంతో అభిమానాన్ని చూపించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి మేదరమెట్ల శివ లీలమ్మ, సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, ఎంపిడిఒ శ్రీధర్ బాబు, తహశీల్దార్ సిహెచ్ పద్మావతి, సొసైటీ డైరెక్టర్లు గొట్టిపాటి ప్రసాద్ నాయుడు, ఇస్క మదన్ మోహన్ రెడ్డి, సర్పంచులు రావిప్రసాద్ నాయుడు, తమ్మినేని సతీష్ బాబు, నాయకులు గుమ్మడి రమేష్, సురే శేషారెడ్డి, గోచిపాతల వెంకట కృష్ణయ్య, కొర్సిపాటి రామిరెడ్డి, శోభన్ బాబు, అన్నవరం సచివాలయం కన్వీనర్ ఆలూరు లక్ష్మీ నర్సారెడ్డి, పిఆర్ ఏఈ వై.వాణి, అన్ని శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు రేవతి, మౌనిక, విఆర్ఒ శివకుమార్, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జనసేనలో భారీ చేరికలు

మాట్లాడుతున్న అలహరి సుధాకర్

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ జనసేన పార్టీలో అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో వార్డుల వారీ జనసేన సమావేశాలలో భాగంగా 16వ వార్డ్ బాలకృష్ణారెడ్డి నగర్‌లో సోమ, మంగళవారాలలో సమావేశం జరిపి, "జిలానీ"ని వార్డు వైస్ ప్రెసిడెంట్‌గా నియమించారు. ఈ సందర్భంగా యువత, స్త్రీలు, పురుషులు భారీగా జనసేన పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ 16వ వార్డ్‌లో ప్రజలు ముఖ్యంగా ఆడపడుచులు మాట్లాడుతూ ఈ వైసిపి ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రాంతం ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఎన్నో సంవత్సరాలుగా మట్టి రోడ్లే అని, డ్రెయినేజీ లేదని తెలిపారు. మున్సిపాలిటీ వాళ్లు కాలువ పూడిక తీసి మట్టి, బురద రోడ్డు మీదే వదిలేసి వెళ్లిపోయారన్నారు. ఆ రోడ్డులో వాహన రాకపోకలకు కూడా లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, వినేనాథుడు లేడన్నారు. రేషన్ కార్డులో పేరు నమోదుకు, ట్రాన్స్ జెండర్‌కు రావాల్సిన సదుపాయాలు కూడా ఇవ్వకుండా, ఇళ్ల పట్టాలు కానీ, జగనన్న ఇల్లు కూడా మంజూరు కాక అనేకమంది పేదలు ఇక్కడ ఇబ్బంది పడుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వము మారి, జనసేన ప్రభుత్వం వస్తుందన్నారు. అప్పుడు నిజంగా కావలిని మనమే కనకపట్నం చేసుకుందామని పిలుపు నిచ్చారు. అనంతరం జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయి, కావలి అధికార ప్రతినిధి రిశికేష్, కో ఆర్డినేటర్ సుధీర్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆలా శ్రీనాథ్, బాబురావు, జిలానీ మాట్లాడారు. రాబోయే రోజుల్లో మీరు అందరూ తప్పక "గాజు గ్లాస్"కే ఓటు వేసి పవన్ కళ్యాణ్‌ను సిఎం చేసుకుందామని తెలిపారు. కార్యక్రమంలో కృష్ణయ్య, రాజు, రమణయ్య, శామ్మి, మల్లీ తదితరులున్నారు.

భూసేకరణ పనులు వేగవంతం

ప్రజాశక్తి-మర్రిపాడు

మాట్లాడుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

మెట్టప్రాంత నియోజక వర్గాలైన ఆత్మకూరు, ఉదయగిరికి సాగు, తాగునీటిని అందించే హైలెవల్ నిర్మాణ పనుల్లో మర్రిపాడు మండలం పడమటి నాయుడుపల్లి వద్ద చేపడుతున్న భూసేకరణ పనులు వేగవంతం చేయాలని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆయన మంగళ వారం నెల్లూరులోని తన క్యాంపు కార్యాలయంలో భూసేకరణ విభాగం సర్వేయర్, డిప్యూటీ తహశీల్దార్లు, ఆయా గ్రామాల రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యల గురించి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ పడమటి నాయుడుపల్లి వద్ద భూసేకరణ పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అవసరమని అధికారులు సూచించడంతో వెంటనే జిల్లా జాయింట్ కలెక్టర్‌కు ఫోన్ ద్వారా సమస్యను వివరించారు. భూ సేకరణకు సంబంధించి అధికారులను డిప్యూటై జేషన్ ద్వారా నియమించి పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని కోరారు. వెంటనే స్పందించిన జాయింట్ కలెక్టర్ అధికారులను నియమించి పనులను వేగవంతం చేసేలా చూస్తామని ఎంఎల్ఎకు తెలిపారు. అదే విధంగా పడమటి నాయుడుపల్లి వద్ద భూసేకరణకు సంబంధించి ఐదు ఇసుక రీచ్‌లు ఉన్నాయన్నారు. రాపూరు, ఆత్మకూరు మండలాలకు సంబంధించిన అధికారులు వాటిని పర్యవేక్షిస్తున్నారని ఎంఎల్ఎకు తెలపడంతో బాధిత రైతుల నుంచి రీచ్‌కు ఇద్దరు చొప్పున అధికారులతో సమన్వయం చేసుకుని భూసేకరణ పనులు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏమైనా సమస్యలు వస్తే ఆ రైతులు తమ దృష్టికి తీసుకొస్తారన్నారు. 23న జిల్లా కలెక్టర్‌తో జరిగే సమీక్ష సమావేశంలో భూసేకరణలో ఇప్పటి వరకు జరిగిన పనుల పురోగతిని వివరించాలన్నారు. 15 రోజుల్లో పనుల వేగం పెరగాలని అధికారులను ఆదేశించారు.

పేదరిక నిర్మూలనే సిఎం ధ్యేయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల తో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పని చేస్తున్నారని, మన పోరాటం ప్రతిపక్షాలపై కాదని, పేదరికంపైనే పోరాటం చేస్తున్నామని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. మంగళవారం చేజర్ల మండలం మడపల్లి సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డిని స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాలువాలతో సన్మానించి పూలమాలలతో సత్కరించారు. గ్రామంలోని అంకమ్మ తల్లి, ఆంజనేయస్వామి ఆలయాల్లో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం అందచేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అందరిని ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ప్రజలంతా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-కోవూరు

కోవూరులో మూతపడిన సుగర్‌ఫ్యాక్టరీని వెంటను పునరుద్ధరించాలని సిపిఎం మండల నాయకులు ఎస్‌కె బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కామ్రేడ్ సీతపోలయ్య భవనంలో ఆయన మాట్లాడుతూ కరెంటు బిల్లులు తగ్గించాలని, మోటార్‌కి మీటర్ విధానం ఎత్తివేయాలన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పొర్లు కట్టలు తెగగొట్టి ఇసుక తోలుకుంటూ ఉన్నారన్నారు. వర్షాకాలంలో రైతులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. చెరువు కలుజు పై వెంటనే బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరారు. 13వ తేదీ సిపిఎం ఆధ్వర్యంలో నెల్లూరు నర్తకి సెంటర్లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం మండల నాయకులు బుజ్జయ్య, రమేష్, కాలేషా, హరి, వెంకటేశ్వర్లు, చాంద్ బాషా, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కావలి

ఆపద్బాంధవ సేవాట్రస్ట్, వ్యవస్థాపక అధ్యక్షులు, దామా మధుసూదనరావు ఆధ్వర్యంలో వారి ట్రస్ట్ 3వ వార్షికోత్సవం సందర్భంగా కావలి కాలేరిగుంట గిరిజన కాలనీలో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ మాలినిదేవి, డాక్టర్ నరేంద్రబాబు, డాక్టర్ అల్లం శ్రీనివాసులు, డాక్టర్ శశిధర్, డాక్టర్ దినకరన్, వారి వైద్య సిబ్బంది హాజరై 150 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తదుపరి 150మందికి ఉచితంగా భోజన ప్యాకెట్స్ అందజేశారు. వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు ఖాదర్ బాషా మాట్లాడుతూ ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ ద్వారా మధుసూధన రావు, ప్రతి సంవత్సరం సంస్థ వార్షికోత్సవంలో పేద, బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. అభినవ ఘంటసాల, సూరిశెట్టి రామచంద్ర రావు, పీవీ రమణయ్య, వట్టురు మస్తానయ్య, మాలకొండారెడ్డి, ఖాదర్ బి, జమీర్, బ్రహ్మయ్య, శారద, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-సీతారామపురం : ప్రతి ఇంటిలో ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా సురక్షంగా ఉండాలని సిఎం జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రతిష్టత్మకంగా ఏర్పాటు చేశారని ఎపి ఆరోగ్యశ్రీ ప్రత్యేక అధికారి డాక్టర్ యాదల అశోక్ బాబు తెలిపారు. మంగళవారం సీతారామపురం మండలంలోని బసినేనిపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎంవికె సుధాకర్ బాబు, ఎంపిడిఒ రంగ సుబ్బారాయుడు, మండల వైసిపి కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్ పల్లె విజయమ్మ నూతన్, వైద్యాధికారిణి ఏ స్వప్న పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : మండలంలోని మర్రిపాడు గ్రామంలో మంగళవారం తహశీల్దార్ నాగరాజు జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సురక్ష వైద్య శిబిరంలో వైద్య బృందం ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను, వైద్యులు రోగులకు నిర్వహించే వైద్య పరీక్షలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్ సురేష్, గృహ సారధుల కన్వీనర్ మల్లికార్జున రెడ్డి, వైసిపి నాయకులు రఘునాథ్ రెడ్డి, ప్రసాద్ గౌడ్, వాసు దేవ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి, అన్ని కులాల వారికి సమానంగా రాజకీయాలకు అతీతంగా ఇంటి వద్దకే సేవలను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మండల కన్వీనర్ సిఎం ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెంగళరావు నగర్‌లోని జరగ నున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిడిఒ డి.ఈశ్వరమ్మ, సర్పంచ్ మొండ్రు తిరుపతి, మండల జెసిఎస్ కన్వీనర్ కల్లూరి కృష్ణారెడ్డి, మహ్మద్‌ఖాజా, సీనియర్ నాయకులు శ్రీనివాసులు రెడ్డి, అబ్దుల్, సచివాలయ కన్వీనర్ భాషా, రియాజ్, తిరుపతయ్య, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సర్కార్ వైద్య రంగాల్లోనే విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని ఆత్మకూరు ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని రామస్వామి పల్లిలో ప్రజలకోసం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును సర్పంచ్ సంపతి రమణమ్మ ప్రారంభించారు. సమావేశంలో జెసిఎస్ కోఆర్డినేటర్ వల్లభనేని రాజేంద్ర, ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, ఇఒపిఆర్‌డి ఉషారాణి, ఎఒ శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, మెడికల్ ఆఫీసర్స్ దేవానంద్, అనూష, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : మండల పరిధిలోని గౌరవరం పంచాయతీలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఒ ఎవి కృష్ణమోహన్, తహశీల్దారు మాధవరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎపిఎం కాంతారావు, గౌరవరం సర్పంచ్ దేవరపల్లి రాధిక, ఎంపిటిసి చింతా రవణమ్మ, డాక్టర్లు ప్రత్యూష, ప్రసన్న, అనిల్, హిమదీప్తి, మాధురి, సచివాలయ సెక్రెటరీ ఈ రవిచంద్ర, జేఏసీ కన్వీనర్ శ్రీనివాసులు, అంగన్‌వాడీ సిడిపిఒ సౌజన్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, కృపమ్మ, ఎంఎల్‌ఒ మనోజ్, స్వచ్ఛభారత్ మిషన్ టి ప్రభాకర్, గృహ సారథులు, వలంటీర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : ప్రజలకు అన్ని విదాల మేలు చేసే ప్రభుత్వం జగన్ సర్కారు ఒకటేనని మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అలీ అహ్మద్ అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మారెడ్డిపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పౌష్టిహారంపై తయారు చేసిన వంటల స్టాల్ పలువురిని ఆకర్షించాయి. కార్యక్రమలో ఎంపిడిఒ శ్రీదేవి, సర్పంచ్ మేడిద నారాయణమ్మ, కోఆప్షన్ సభ్యులు జిలానీ, ఎంపిటిసి కల్లూరి వసంతకుమారి, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని అనంతపురం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ చుంచులూరు ఎస్‌సి కాలనీ ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వెళ్లిన దొంతు రత్నయ్యను మంగళవారం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఇఒ-2 ధనలక్ష్మి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఆర్‌జి రాజేంద్ర కుమార్, కదిరినాయుడుపల్లి కాంప్లెక్స్ సెక్రటరీ విజయభాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట రెడ్డి, సిఎంఆర్‌టిలు భాగ్యమ్మ, కస్తూరయ్య, పట్టాభి నాగేశ్వరరావు, శ్రీనివాసులు, మండల విద్యాశాఖ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య, వెంకటేశ్వర్లు, సుధాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సచివాలయంలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-దగదర్తి : మండలంలోని ఉలవపాళ్ల, వెలుపాడు, కేకేగుంట సచివాలయాలను కావలి ఆర్‌డిఒ శీనానాయక్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. కేకే గుంటలో సచివాలయం సిబ్బంది సచివాలయంలో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. దానిపై ఎంపిడిఒకు సచివాలయం కొచ్చి సంతకం పెట్టి సచివాలయంలో లేని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఆయన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం రికార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మంచి సేవ అందించాలని ఉద్దేశంతో సచివాల యాలను స్థాపించారని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్, ఆర్ఐ వెంకటేశ్వర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

12న ప్రత్యేక విద్యుత్ అదాలత్

ప్రజాశక్తి-నెల్లూరు : నెల్లూరు టౌన్ డివిజన్ విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం విద్యుత్ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక విద్యుత్ అదాలత్ 12వ తేదీన ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నెల్లూరు విద్యుత్ భవన్‌లో కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రెడ్రెసెల్ ఫోరం (సి.జి.ఆర్.ఎఫ్) వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని నగర డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సోమశేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం విద్యుత్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణపై అప్రమత్తం

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రజలు సీజనల్ వ్యాధుల నివారణపై అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా మలేరియా నియంత్రణ అధికారి ఈ హుస్సేనమ్మ పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక జనార్ధన్‌రెడ్డి కాలనీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంను జిల్లా మలేరియా నియంత్రణ అధికారిణి ఈ. హుసేనమ్మ సందర్శించారు. వైద్యాధికారి ఎం.దేష్‌కుమార్, మలేరియా హెల్త్ సూపర్వైజర్ శ్రీధర్, హెల్త్ అసిస్టెంట్ నంద కుమార్, పాల్గొన్నారు.

దావా సమను
ఒంగోలు ఫ్యామిలీ జడ్జి మరియు ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
OS No :64/2022
తూమాటి బాలకృష్ణ .... వాది
వర్సెస్
తూమాటి బ్రహ్మయ్య వగైరాలు .... ప్రతివాదులు
To
D13) ఓరుగంటి తేజస్వి తండ్రి వెంకటరమణయ్య
D14) ఓరుగంటి సింధూర తండ్రి వెంకటరమణయ్య
డోర్ నెంబర్ 10-2-41/3కోటారెడ్డి నగర్, కందుకూరు (పోస్ట్), (మండలం)
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
వాది మీ వగైరాలపై భాగపంపిణి దావా దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం తేదీ:17.10.2023 కి వాయిదా వేసినారు కనుక వాయిదా రోజున ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టులో మీరు స్వయంగా గాని లేదా అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకున్నవల్ల తెలుపుకొనని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడు నని తెలియజేయడమైనది
// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //
వాయిదా తేది : 17.10.2023
ఇట్లు
చుండూరి వెంకట్రావు
వాది తరపున అడ్వకేట్
మంగమూరు డొంక,
ఒంగోలు

IN THE COURT OF PRL.JUNIOR CIVIL JUDGE:: NARASARAOPET
O.S.No: 407/2022
Between:
M/s Vinayaka Medical Distributors,
Rep.by its Proprietor Ravipati Rama Rao
S/o Mohana Rao ...Plaintiff
And
Sri Sai Medical & Surgicals
Rep. by its Proprietor Paturu Rajesh
and another ......Defendants
To,
1) Sri Sai Medical & Surgicals Rep.by its Proprietor Paturu Rajesh, 15/212/A18, Rangasai Complex, First Floor, Shop No.20, R.R.Street, Nellore, Andhra Pradesh, GST No: 37CRPPP7327D1ZD.
2) Paturu Rajesh, Proprietor of Sri Sai Medical & Surgicals, 15/212/A18, Rangasai Complex, First Floor, Shop No.20, R.R.Street, Nellore, Andhra Pradesh, DL.No: 20B: AP/09/01/2018-149471, 21B: AP/09/01/2018-149472, Cell: 70133 93860.
Whereas, the above named plaintiff filed the suit against you for recovery of money under its business concern. But inspite of sending notices by Registered post as well as by Nazarat both of you have failed to appear before the Hon'ble court to answer the claim of the plaintiff. As per the orders of the Hon'ble court, you are here by directed to appear before the court on 30-10-2023 at about 10-30 am personally or through a counsel to answer the claim of the plaintiff failing which the case will be decided in your absence in accordance with law.
(as per the orders of the Hon'ble Prl.Junior Civil Judge court,Narasaraopet)
Adjournment date: 30-10-2023.
AREKUTI SRINIVASA REDDY
ADVOCATE FOR PLAINTIFF
NARASARAOPET,
PALNADU DISTRICT,
CELL: 99899 14949.